## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సేవలు




జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 21 డిసెంబర్ 2024






# పాలేరుకు సాగర్ జలాలు

**కూసుమంచి**

సాగర్ ఆయకట్టు పరిధిలో యాసంగి సాగుకు నీటి విడుదల షెడ్యూల్‌ను నీటిపారుదల శాఖ అధికారులు ఖరారు చేశారు. వారబందీ పద్ధతిలో వారానికి ఒకసారి ఆన్, ఆఫ్ పద్ధతిలో నీరు ఇవ్వాలని నిర్ణయించారు. అధికారికంగా ఆరుతడి పంటలకే నీరు అని ప్రకటిస్తున్నా.. సాగర్ ఆయకట్టు కింద ఉన్న 17 మండలాల్లో 2.54 లక్షల ఎకరాలకు నీటిని విడుదల చేయనున్నారు. నాగార్జున సాగర్ నుంచి యాసంగి సాగు కోసం అధికారులు కృష్ణా జలాలను ఈ నెల 15న వదలడంతో మంగళవారం ఆ నీరు పాలేరు జలాశయానికి చేరింది. ఇప్పటికే నీటిని జిల్లాకు ఇస్తుండడంతో ఈసారి నీటి విడుదలను అధికారికంగా వదిలే అవకాశాలు లేవు. అయితే పాలేరు నీటిమట్టం 21 అడుగులకు తగ్గకుండా అధికారులు చర్యలు చేపట్టారు. వచ్చే ఏప్రిల్ 23 వరకు సాగునీరు ఇవ్వనున్నారు. పాలేరు రిజర్వాయర్ నుంచి యాసంగి సాగుకు నీటిని విడుదల చేశారు. గత వానకాలం పూర్తిస్థాయిలో పంటలు పండగా.. యాసంగికి కూడా పూర్తి అయకట్టు రైతులు వరి నాట్లకు సిద్ధమయ్యారు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే నాట్లు వేయగా.. మరికొన్ని ప్రాంతాల్లో కరిగట్లు చేస్తున్నారు. సాగర్ నుంచి 4,328 క్యూసెక్కుల నీరు పాలేరు రిజర్వాయర్‌కు రావడంతో 14 అడుగులు ఉన్న నీటిమట్టం క్రమంగా పెరిగి గురువారం నాటికి 17 అడుగులకు చేరింది. దీంతో మిషన్ భగీరథకు 135 క్యూసెక్కులు, పాలేరు పాత కాల్వకు 150 క్యూసెక్కులు, భక్త రామదాసు ప్రాజెక్టుకు 275 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. జిల్లాలోని కల్లూరు వరకు ప్రధాన కాల్వ కింద ఉన్న సాగర్ రెండో జోన్‌లోని రైతుల కోసం 3,382 క్యూసెక్కుల నీటిని వదుతున్నారు. ఇన్‌ఫ్లో, అవుట్ ఫ్లో మధ్య 380 క్యూసెక్కుల వ్యత్యాసం ఉండడంతో క్రమంగా పాలేరును పెంచాలని ఇరిగేషన్ అధికారులు ప్రయత్నిస్తున్నారు. పాలేరు పూర్తిస్థాయి నీటిమట్టం 23 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 18 అడుగులు ఉంది. సాగర్ ఎడమ కాల్వ కింద గల రెండో జోన్ ఖమ్మం జిల్లా రైతులకు వారబందీ పద్ధతిలో మాత్రమే నీటిని విడుదల చేయాలని హైదరాబాద్‌లో జరిగిన శివం సమావేశంలో - మిగతా2లో

# నిలిచిపోయిన బీసీల ఆత్మగౌరవ భవన నిర్మాణం

**బీఆర్ఎస్ పాలనలో 70 శాతం పూర్తయిన పనులు**

**మిగిలిన 30 శాతం పూర్తి చేయలేని కాంగ్రెస్ సర్కార్**

**ముగ్గురు మంత్రులున్నా.. ముగింపు పనులు శూన్యం..**



# ఇన్ఫోసిస్ సంస్థను సందర్శించిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు



ప్రముఖ బహుళజాతి సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ ను తమ కళాశాల మొదటి సంవత్సరం సి.యస్.ఈ. విద్యార్థులు సందర్శించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని పోచారం క్యాంపస్ ను సందర్శించి సాఫ్ట్వేర్ రంగంలో పనితీరును విద్యార్థులు అర్థం చేసుకునేలా సంస్థ ప్రతినిధులు ప్రెజెంటేషన్ ఇచ్చారని తద్వారా సాఫ్ట్వేర్ ప్రాజెక్టుల డెవలప్మెంట్,టెస్టింగ్ పై అవగాహన కలుగుతుందని వారు తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు ఇన్ఫోసిస్

## నిలిచిపోయిన బీసీల ఆత్మగౌరవ భవన నిర్మాణం

ఖమ్మం జిల్లాలో బీసీల ఆత్మగౌరవ భవనం అసంపూర్తిగా దర్శనమిస్తున్నది. నాటి బీఆర్ఎస్ సర్కార్ పాలనలో భవన నిర్మాణం ప్రారంభమై 70 శాతం పనులు పూర్తయినప్పటికీ మిగిలిన 30 శాతం పనులను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయలేకపోతున్నది. కేసీఆర్ నాయకత్వంలో నాడు బీసీల సర్వతోముఖాభివృద్ధికి విశేష కృషి జరిగింది.

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ రాష్ట్ర రాజధానిలో వివిధ వర్గాలకు ఉపయోగకరంగా ఉండేందుకు ఆత్మగౌరవ భవనాలను నిర్మించారు. అదే తరహాలో జిల్లా కేంద్రాల్లోనూ ఆయా వర్గాల అవసరాల నిమిత్తం ఆత్మగౌరవ భవనాలను నిర్మించారు. కొన్ని జిల్లాల్లో భవనాలు అందుబాటులోకి రాగా.. సేవలు సైతం పొందుతున్నారు. ఖమ్మం జిల్లాలో కూడా బీసీ భవన నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయగా.. జిల్లా పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ శాఖ పర్యవేక్షణలో పనులు ప్రారంభించారు.

నాటి మంత్రులు వి.శ్రీనివాస్‌గౌడ్, పువ్వాడ అజయ్‌కుమార్‌లు 2021 జనవరి 1న ఖమ్మం జిల్లా కేంద్రంలోని బీసీల ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పనులు ప్రారంభించిన పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ నిర్దేశిత గడువులోగా దాదాపు 70 శాతం పనులను పూర్తి చేసింది. ఆ సమయంలోనే రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో భవన నిర్మాణ పనులు అటకెక్కాయి. పనులు చేపడుతున్న గుత్తేదారు బీఆర్ఎస్ ప్రభుత్వానికి అనుకూల వ్యక్తి అనే కారణంతో పనులు నిలిపివేయాలని కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ఖమ్మం బైపాస్ రోడ్డులో భవనం అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నది.

**శాఖల సమన్వయ లోపం..**

బీసీ ఆత్మగౌరవ భవన నిర్మాణ పనులను పూర్తి చేయడంలో బీసీ సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖల మధ్య సమన్వయం లోపించింది. ఉన్న నిధులతో ఎంతమేరకు పనులు చేయవచ్చో ఆ పనులను కొనసాగిస్తూ అవసరమైన నిధుల కోసం ప్రతిపాదనలు పంపించాల్సిన రెండు శాఖల అధికారులు ఆ భవనంవైపు కన్నెత్తి కూడా చూడడం లేదు.

**బీసీలపై సవతి తల్లి ప్రేమ..**

జిల్లాలో ముగ్గురు మంత్రులు పేరుకు మాత్రమే ఉండి అధికార దర్పాన్ని ప్రదర్శిస్తున్నారు. బీసీలను ఓటు బ్యాంకుగా వినియోగించుకున్న సదరు అమాత్యులు వారి అభివృద్ధిని మాత్రం మర్చిపోయారు. జిల్లా కేంద్రంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బీసీల భవన నిర్మాణం పూర్తి చేయడానికి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం శోచనీయం. కాంగ్రెస్ జెండాను భుజాన మోస్తున్న బీసీ నాయకులు సైతం నోరు మెదపడం లేదు.

## పాలేరుకు సాగర్ జలాలు

-మొదటిపేజీ తరువాయి

అధికారులు నిర్ణయించారు. అయితే ఇప్పటికే విడుదలవుతున్న నీటిని యాసంగికి వాడుకోవాలని సూచించారు. ఒక వారం నీరు ఇచ్చి.. మరో వారం నీటిని నిలిపివేస్తారు. ఈ తరహాలో మొత్తం 7 దఫాలుగా నీరు ఇస్తారు. సుమారు వంద రోజులపాటు సాగర్ ఆయకట్టు కింద పంటలు చేతికొస్తాయనే ఆలోచనతో అధికారులు అంచనాలు ఇలా రూపొందించారు. సాగర్ మొదటి జోన్‌లో ఇచ్చిన షెడ్యూల్‌నే రెండో జోన్‌లో కూడా అమలు చేయనున్నారు.

**ముమ్మరంగా వ్యవసాయ పనులు**

మళ్లీ వేసవిలో నీటి కొరత ఏర్పడుతుందనే ఆలోచనతో ఈసారి రైతులు యాసంగి ముందే సాగు చేశారు. ఆయకట్టు పరిధిలో వందలాది మంది రైతులు పొలాల్లో నాట్లు, కరిగట్లు, వరాలు చెక్కడం, దమ్ము చేయడం, నారు తీయడం, వెదజల్లడం వంటి పనుల్లో నిమగ్నమయ్యారు. పాలేరు పాత కాల్వ కింద, భక్త రామదాసు ఎత్తిపోతల కింద గల ఆయకట్టుకు యాసంగికి నీటిని విడుదల చేశారు. రెండు, మూడు రోజుల్లో యాసంగి నీటి విడుదల వారబంధీ షెడ్యూల్ ఖరారు చేస్తామని ఎస్ఈ మంగళంపూడి వెంకటేశ్వరరావు తెలిపారు.

# నైపుణ్యాభివృద్ధితో స్వయం ఉపాధి పొందాలి





**కరుణగిరి బైపాస్ రోడ్‌లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్‌లో నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం:** నైపుణ్యాభివృద్ధితో స్వంత బలం మీద ఉపాధి పొందడమే కాక పది మందికి ఉపాధి కల్పించే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. ముంపు ప్రాంత వాసులకు స్వయం ఉపాధికి ఆర్సీఎం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో కరుణగిరి బైపాస్ రోడ్ లోని కారుణ్య కమ్యూనిటీ సెంటర్లో ఏర్పాటుచేసిన నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదలతో ఎన్నో బాధలు పడి, ధైర్యంగా నిలదొక్కుకున్నామన్నారు. నైపుణ్య కార్యక్రమం ద్వారా జీవన రీతిని, పద్ధతిని మార్చుకోనుటకు అవగాహన కలుగుతుందన్నారు. మహిళలు కుట్టుమిషన్, హోమ్ నర్సింగ్, ఇస్తరాకులు, కప్స్, క్యాండీల్స్, అగరవత్తుల తయారీ, బ్యూటీషియన్ తదితరాల్లో నైపుణ్యం పొంది, స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలన్నారు. మనం అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు, సమాజం, గ్రామం, రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. అందరూ బాగుంటే, నేనూ బాగుంటాను అనే భావన రావాలన్నారు. కోర్సును సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. నైపుణ్య కోర్సు పూర్తి చేసుకున్న వారికి ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు, అవుట్ సోర్సింగ్ నియామకాల్లో ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. ఈ సందర్భంగా నైపుణ్య అభివృద్ధి కార్యక్రమానికి వచ్చిన మహిళలను సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వరదల్లో ఇండ్లు కొట్టుకుపోవడం, తీవ్ర నష్టం వాటిల్లడం జరిగిందని, ఇండ్ల నిర్మాణానికి మహిళలు కోరగా, ఇందిరమ్మ ఇండ్ల సర్వే జరుగుతున్నట్లు, మొదటి విడతగా స్థలాలు ఉన్న వారికి పథక లబ్ది చేకూర్చనున్నట్లు, దశల వారిగా అర్హులందరికి ఇండ్లు మంజూరులు జరగనున్నట్లు తెలిపారు. కాలనీల్లో రోడ్లు, మౌళిక సదుపాయాల కల్పన కు చర్యలు చేపట్టనున్నట్లు అన్నారు. అనంతరం రాజీవ్ గృహకల్ప సమీపంలో ఉన్న మదర్ థెరిస్సా ఓల్డ్ ఏజ్ హోమ్ ను సందర్శించారు. ఆశ్రమంలో అనాథలకు అందుతున్న సేవలను అడిగి తెలుసు కున్నారు . వరదల వల్ల దెబ్బతిన్న భవనాలు పరిశీలించారు. నీరు సాఫీగా వెళ్లిపోయేలా కార్యాచరణ చేయాలన్నారు. నష్టానికి ప్రభుత్వం నుండి సహకారానికి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ తహసిల్దార్ రాంప్రసాద్, ఫాదర్ తప్పేట శౌరీ వికార జర్నల్, ఫాదర్ మాధ్యు వరప్రసాద్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ గా భాధ్యతలు స్వీకరించిన చంద్రకళ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

పోలీస్ కమిషనర్ కార్యాలయం ఏవో (అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్) గా బి.చంద్రకళ శుక్రవారం భాద్యతలు స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు. వరంగల్ కమిషనరేట్ సెక్షన్ సూపరిండెంట్ గా భాధ్యతలు నిర్వహిస్తూ...ఏవో గా పదోన్నతిపై ఖమ్మం పోలీస్ కమిషనరెట్ కు బదిలీ అయ్యారు. ఈ నేపధ్యంలో ఈ రోజు ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో భాధ్యతలు చేపట్టారు. అనంతరం అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు ని మర్యాద పూర్వకంగా కలిశారు.

# మైనారిటీ మహిళలు ఉచిత కుట్టు మిషన్ కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**-ఎస్కే అబ్బాస్ బేగ్ ఖమ్మం సిటీ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఇందిరమ్మ మహిళా శక్తి పథకం క్రింద మైనారిటీ మహిళలకు అందించనున్న ఉచిత కుట్టు మిషన్ ల కొరకు అర్హులైన ముస్లిం, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శీ లకు చెందిన మైనారిటీ మహిళలు tgobmms.cgg.gov.inవెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు. నిరుపేద, నిరాశ్రయులు, వితంతువు, విడాకులు అయిన మహిళలు, అనాధ, ఒంటరి మహిళలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందనీ, తెల్ల రేషన్ కార్డు, ఆహార భద్రత కార్డ్ కలిగి ఉన్నవారు, తెల్ల రేషన్ కార్డు, ఆహారభద్రత కార్డ్ రెండూ లేకపోతే గ్రామీణ ప్రాంతం ల కి లక్షన్నర, పట్టణ ప్రాంతం కీ రెండు లక్షలకు మించకుండ ఆదాయ ధృవపత్రం ఉండాలని, ఆధార్ కార్డు (నివాస ధృవీకరణ), వయస్సు 18 నుండి 55 సంవత్సరాలు (వయసు ధృవీకరణ కొరకు ఓటర్ ఐడి కార్డ్/ ఆధార్ కార్డ్), తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ లేదా ఏదైనా ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వార నేర్చుకున్న టైలరింగ్ సర్టిఫికేట్, టైలరింగ్ సర్టిఫికేట్ సమర్పించుట (ఐచ్చికం/ ఆప్షనల్), కనీసం 5వ తరగతి విద్య అర్హత కలిగి ఉండాలన్నారు. అభ్యర్థి సెల్ఫ్ డిక్లరేషన్ (గడిచిన 5 సంవత్సరాల కాలంలో తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా ఎటువంటి ఆర్థిక, వస్తు లబ్ధి పొందలేదని) ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. ఆన్ లైన్ దరఖాస్తుతో పాటు పేర్కొనబడిన ధృవ పత్రాలను జతచేసి వి. వెంకటాయపాలెంలోని కొత్త కలెక్టర్ భవన సముదాయం లో గల రెండవ అంతస్తు S-29 లోని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయము, ఖమ్మం నందు ఇవ్వాలని, ఇతర వివరాలకు జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి సెల్ నెంబర్ 9704003002 ను సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

# గిరిజన గురుకులంలో సికెల్ సెల్ రక్తహీనత పరీక్షల క్యాంప్ నిర్వహించిన ప్రభుత్వ వైద్యులు





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రఘునాథపాలెం మండలం స్థానిక గిరిజన గురుకుల ప్రతిభా పాఠశాలలో విద్యార్థులందరికీ సికెల్ సెల్ ఎనిమియా పరీక్షల ప్రత్యేక క్యాంప్ ప్రభుత్వ వైద్యులు, మరియు మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది మరియు మమత మెడికల్ కళాశాల జూనియర్ వైద్యులు సంయుక్తంగా నిర్వహించారు. రక్త పరీక్షలలో సాధారణ తేడాలను గుర్తించిన విద్యార్థులకు అవసరమైన మందులు, జాగ్రత్తలు ఆహార నియమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ ఉదయ లక్ష్మీ, మంచుకొండ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర డాక్టర్ శ్రీదేవి, కమ్యూనిటీ ఆరోగ్య అధికారి రమాదేవి, హెల్త్ సూపరవైజర్లు శ్రీకాంత్, రజిని, పాఠశాల నర్స్ నిర్మల, ప్రిన్సిపాల్ బాలస్వామి, ఉపాధ్యాయులు అధ్యాపకులు పాల్గొన్నారు.

# 40వ డివిజన్ కార్పొరేటర్ భర్త దాదే సతీష్ పై వచ్చిన ఆరోపణలు ఖండించిన డివిజన్ ప్రజలు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



స్థానిక 40వ డివిజన్ లో ఉన్న కమ్యూనిటీ హాల్ ను 2005 లో కీర్తిశేషులు (పెద్దమాల) దాదే భాస్కర్ రావు మాజీ కౌన్సిలర్ సహకారంతో కొంతమంది ఒక యూనిట్ గా ఉండి అప్పుడున్న పెద్దలు తలా కొద్దిగా చందాలు వేసుకుని చెత్త కుప్పం గా ఉన్న స్థలాన్ని బాగు చేసి భవనం నిర్మించారని దానికి అంబేద్కర్ మాల సంఘం భవన్ అనే పేరు పెట్టారని అయితే ఇటీవలే కొన్ని రోజులుగా స్థానిక కార్పొరేటర్ భర్త దాదే సతీష్ పై ఆరోపణలు వస్తున్నాయని వాటిలో ఏది నిజం కాదని 40వ డివిజన్ ప్రజలు ఖండించారు . ఈ కమ్యూనిటీ హాలు ఎవరికి వ్యక్తిగతం కాదని అందరిదని దీనికి ఆక్రమించుకున్నది కాదని దీంట్లో ఫంక్షన్లు , బోనాలు , ముత్యాలములు , కుల సంఘం మీటింగ్ లు , కులం కు సంబంధించిన పంచాయతీలు పెట్టుకుంటూ వస్తున్నామని డివిజన్ ప్రజలు వాపోయారు . కొంతమంది అల్లరి ముక్కలు రాత్రి సమయంలో అడ్డాగా మార్చుకుని గంజాయి , మందు తాగి అరుపులు , గోలలు , కేకలు , వీళ్ళలు వేస్తూ చుట్టుపక్కల ప్రజలకు నిద్ర లేకుండా చేస్తున్నారని వారి నుండి రక్షణ కావాలని డివిజన్ ప్రజలు కొంతమంది కోరారు . కాంపౌండ్ వాల్ సరిగా లేకపోవడం వల్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని గ్రహించి స్థానిక కార్పొరేటర్ భర్త దాదే సతీష్ ప్రహరీ గోడ హైట్ లేపి , గేటు పెట్టి సెక్యూరిటీసతీష్ ఇస్తున్నారని పేర్కొన్నారు . డివిజన్లో కొంతమంది రాజకీయ నాయకులు , వ్యక్తులు 40వ డివిజన్లో సతీష్ ఉన్న మంచి పేరును పోగొడతానికి కమ్యూనిటీ స్థలాన్ని ఆక్రమించుకున్నారని తప్పుడు ఆరోపణలు తీసుకొస్తున్నారని దీనిని మేము పూర్తిగా ఖండిస్తున్నామని డివిజన్ ప్రజలు కొంతమంది అన్నారు.

# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం పసన్న

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ సమక్షంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని పార్టీలో చేరారు . ఖమ్మం నగర బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు తొగరు భాస్కర్, సహాయ కార్యదర్శి తొగరు రమేష్,నగర ముస్లిం మైనారిటీ కార్యదర్శి షేక్ గౌస్ పాషాలు చేరారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న ని కండవకప్పి సాదరంగా ఆహ్వానించినారు. 46వ డివిజన్ పరిధిలోని డివిజన్ అభివృద్ధితోపాటు కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన 46వ డివిజన్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు రుణపడి ఉంటదని డివిజన్ అభివృద్ధికి మా వంతుగా కృషి చేస్తామని చెప్పిరు. ఈ సందర్భంగా 46 వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు 46వ డివిజన్ సారధి నగర్ నందు రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం 46వ డివిజన్ ప్రజల చిరకాల ఆకాంక్షను నెరవేర్చినందుకు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ప్రజా సంక్షేమాలకు ఆకర్షితుడినై ఈరోజు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నాయకత్వంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ తో కలిసి సంజీవరెడ్డి భవన్ నందు కాంగ్రెస్ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,46 వ డివిజన్ అధ్యక్షులు షేక్ రజి భాయ్, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కోసూరి రమేష్ గౌడ్,వాలబోయిన వేంకటేశ్వర్లు, 46 వ డివిజన్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ డిపోలో కర్టసీ డే

**-ప్రయాణికులకు గులాబీ పూలు అందించిన డిఎం.**

సత్తుపల్లి డిసెంబర్20 ప్రజా జ్యోతి.



తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్ ఆదేశాల మేరకు,రీజినల్ మేనేజర్ సరిరామ్ సూచనలతో,సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో డి.ఎం రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో కర్టేసి దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ ప్రాంగణంలోని ప్రయాణికులకు,ఆమె గులాబీ పువ్వులు, బస్సులోని ప్రయాణికులకు గులాబీ పువ్వులను అందజేశారు. ప్రయాణికులతో మాట్లాడి ఏమైనా సమస్యలు ఉన్నాయా,అని కొంతమంది ప్రయాణికులతో ముచ్చటించారు. సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ బస్సులను ప్రయాణించండి అని ప్రయాణికులకు తెలియజేశారు. అంతేకాకుండా ప్లే స్టోర్ నుండి గమ్యం యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. బస్సు ఎక్కడ ఉన్నది,ఎంత సమయం పడుతుంది అనే సమాచారం మీకు క్లుప్తంగా అందుతుందని అన్నారు. ఈనెల 31 వరకు ఏసీ, రాజధాని బస్సులలో 10% రాయితీ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అతి తక్కువ ధరతో, వివాహాది శుభకార్యాలకు, విహారయాత్రలకు అద్దెకు ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉన్నాయి అన్నారు. గత 6 సంవత్సరాల నుండి అశ్వరావుపేట నుండి సత్తుపల్లికి ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేసే ప్రయాణికురాలు డి. రేణుక శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ సాహితి,డిపో వెల్ఫేర్ కమిటీ సభ్యురాలు పద్మావతి,టీ ఐ సుబ్బారావు,ఎడిసిలు వెంకటయ్య, నాగరాజు, కాంతారావు,కిన్నెర ఆనంద్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంచి మార్గం వైపు నడిపించడమే ధనుర్మాసం

**- రామకృష్ణమాచార్య స్వామి.**

సత్తుపల్లి డిసెంబర్20 ప్రజా జ్యోతి.



మండల పరిధిలోని రైజర్ల గ్రామంలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ధనుర్మాస ప్రవచనవైభవం శుక్రవారం అంగరంగ వైభోగంగా సాగింది. 5వ రోజు కార్యక్రమంలో ప్రముఖ ప్రవచనకర్త,ఉపన్యాస రత్న, శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల రామకృష్ణమాచార్య మాట్లాడుతూ,ప్రతి మనిషిలో కూడా రెండు కోణాలు ఉంటాయని,మంచి చెడు రెండు ఉంటాయని మనిషిలో దాగి ఉన్న మంచిని పెంపొందించేటువంటి కాలం, ఈ జనులు మాస కాలమని,భగవంతున్ని నమ్మి కొలిస్తే ఏదైనా పొందచ్చని,భగవంతుని పొందాలంటే ఎక్కడకు వెళ్లాల్సిన అవసరం లేదని, మనకోసం వచ్చినటువంటి రూపం,అర్చా (విగ్రహ)రూపం అని,అట్లా గోదాదేవి హత్య మూర్తి దగ్గర వ్రతాన్ని చేసి,తాను అనుకున్న ఫలితాన్ని పొంది, ఈ లోకానికి ఇది మార్గం అని ఆచరించి చూపించినటువంటి తల్లి గోదాదేవి అని అన్నారు. లోకంలో ఎక్కడైనా చెడ్డ తండ్రి ఉండొచ్చు,చెడ్డ తోబుట్టువులు ఉండొచ్చు కానీ చెడ్డ తల్లి ఉండదని, లోకాన్ని బాగు చేయడం కోసం లోకామాత అయిన శ్రీదేవి ఈ లోకంలోకి గోదాదేవిగా వచ్చి,మనిషిని మంచి మార్గం వైపు నడిపించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

# ఇన్ఫోసిస్ సంస్థను సందర్శించిన యస్.బి.ఐ.టి. విద్యార్థులు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి





ప్రముఖ బహుళజాతి సాఫ్ట్వేర్ సంస్థ ఇన్ఫోసిస్ ను తమ కళాశాల మొదటి సంవత్సరం సి.యస్.ఈ. విద్యార్థులు సందర్శించినట్లు కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం హైదరాబాద్ లోని పోచారం క్యాంపస్ ను సందర్శించి సాఫ్ట్వేర్ రంగంలో పనితీరును విద్యార్థులు అర్థం చేసుకునేలా సంస్థ ప్రతినిధులు ప్రెజెంటేషన్ ఇచ్చారని తద్వారా సాఫ్ట్వేర్ ప్రాజెక్టుల డెవలప్మెంట్,టెస్టింగ్ పై అవగాహన కలుగుతుందని వారు తెలిపారు. తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) మరియు ఇన్ఫోసిస్ సంయుక్త ఆధ్వర్యంలో తమ కళాశాల విద్యార్థులకు ఈ అవకాశం దొరికిందని, గత సంవత్సరం తాము ఇన్ఫోసిస్ తో చేసుకున్న అవగాహనా ఒప్పందం ఇందుకు దోహదపడింది అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా తమ విద్యార్థులకు ఉచితంగా పలు ఆధునిక కోర్సులు అందించగలిగాం అని తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థకు, టాస్క్ స్టేట్ హెడ్ దినేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ , జనరేటివ్ ఏ ఐ వంటి అడ్వాన్స్ ప్రాజెక్ట్ పై ఇన్ఫోసిస్ ప్రతినిధుల ప్రెజెంటేషన్ తమ విద్యార్థుల ఆలోచనలను మార్చాయని, రానున్న రోజులలో సంస్థ చేపట్టనున్న ప్రాజెక్ట్స్ ఆసక్తిని కలిగించాయని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ తెలిపారు. మొదటి సంవత్సరం నుండే విద్యార్థులు తమ ఆలోచనలకు పదును పెట్టించడం ద్వారా భవిష్యత్తులో సమాజ హితమైన ప్రాజెక్ట్ చూడగలమని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఇన్ఫోసిస్ సంస్థ రిలేషన్షిప్ మేనేజర్ నివాస్, సిమ్రాన్ తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డాఎం జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి

**-భర్త ఫిర్యాదుతో కేసు నమోదు.**



కారేపల్లి,డిసెంబర్ 20,ప్రజా జ్యోతి:

బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని మధురానగర్ తండా సమీపంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని మధురానగర్ తండా కు చెందిన గుగులోత్ లక్ష్మి (55),భర్త దేశియాతో కలిసి పెన్షన్ డబ్బులు తీసుకోవడానికి కారేపల్లికి బయలుదేరగా మధుర నగర్ సెంటర్లో వాంకుడోత్ సాయి బొలెరో వాహనాన్ని అత్యంత వేగంగా రివర్స్ చేసే ప్రయత్నం లో వెనక టైరు గుగులోతు లక్ష్మి పై నుండి వెళ్లడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు.తన భర్త దేశీయ ఫిర్యాదు మేరకు ఎస్సై రాజారాం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు తెలిపారు.

# అమిత్ షా భారతజాతికి క్షమాపణ చెప్పాలి

**-కూసుమంచి గ్రామం మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్**

పాలేరు డిసెంబర్20 ప్రజా జ్యోతి



పార్లమెంటు సమావేశంలో భారత రాజ్యాంగ నిర్మిత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించే విధంగా మాట్లాడిన భారత దేశ హోంమంత్రి అమీ త్ షా భారత జాతికి క్షమాపణ చెప్పాలని కూసుమంచి గ్రామం మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రకటనలో మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపశిల్ప భారతదేశంలో అన్ని జాతులకు, అన్ని మతాలకు, సమాన హక్కులు కల్పించి దేశాన్ని లౌకిక భారతదేశంలో ఉండేందుకు అన్ని రకాలుగా పీడత, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను విమర్శించడం హేయమైనచర్య అని దీని తీవ్రంగా ఖండిస్తున్నామని వారు అన్నారు.

# చలిని నిర్లక్ష్యం చెయ్యొద్దు జాగ్రత్తలు తీసుకోవాలి

**-కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిషోర్ కుమార్**

పాలేరు డిసెంబర్20 ప్రజా జ్యోతి




చలిని ఏమాత్రం ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని అవసరమైన తగు జాగ్రత్త తీసుకోవాలని కూసుమంచి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ కిషోర్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం ఈ సందర్భంగా కూసుమంచి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆయన మాట్లాడుతూ చలిలోనూ, మంచు పట్టిన సమయంలో వృద్ధులు, పిల్లలు, అస్తమా రోగులు బయట తిరగటం మంచిది కాదని ఆయన చెప్పారు. చలిగాలి వల్ల జలుబు జ్వరం , శ్వాసకోశ సంబంధిత వ్యాధులు అధికంగా వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ కాలంలో ఏసీలు ఫ్యాన్లు, కూలర్లు, వాడటం తగ్గించాలన్నారు. చర్మం పట్ల అశ్రద్ధ చూపకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. వ్యాధులు సోకితే ఆరోగ్యం పాడవుతుందన్నారు. ఏమైనా అనారోగ్యం కలిగితే వెంటనే సమీపంలోనే ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. చలికాలం ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారు వివరించారు.

# కేంద్ర హోం మంత్రి అమిత్ షా క్షమాపణ చెప్పాలి

**-రాష్ట్ర టి పి సి సి అధికార ప్రతినిధి కొరవి. వెంకటరత్నం**

**పాలేరు డిసెంబర్20 ప్రజా జ్యోతి**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను రాజ్యసభ సాక్షిగా అవమానించిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రజలకు భేషరతుగా క్షమాపణ చెప్పాలని టీపిసిసి అధికార ప్రతినిధి కొరవి. వెంకటరత్నం శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత పై అమిత్షా షా అహంకారపూరిత వ్యాఖ్యల పట్ల వారు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం ద్వారా మంత్రి పదవులు అనుభవిస్తూ, ఆ నాలోచతంగా అర్థరహిత వ్యాఖ్యలు చేసిన హోం మంత్రి అమీత్ షాను మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయటంతో పాటు, రాజ ద్రోహం కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఎత్తిపోతల పథకం ద్వారా యాసంగి పంటకు నీటి విడుదల

**-రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు: డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్**





**పెనుబల్లి, డిసెంబర్ 20, ప్రజాజ్యోతి :**

పెనుబల్లి మండలం తాళ్ళపెంట గ్రామంలో శుక్రవారం ఎత్తిపోతల పథకం ద్వారా యాసంగి పంటకు నీటి విడుదల కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని నీటిని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ, ప్రభాకర్ చౌదరి, డి.ఈ, జె.ఈ మరియు పెనుబల్లి మండల కాంగ్రెస్ నాయుకులు, గ్రామ నాయుకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆరోగ్య సేవలు

**- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి కళావతి భాయ్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




జిల్లా లో గల అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య సేవలు నిబద్దత తో రోగులకు అందించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి కళావతి బాయి చెప్పారు. ఈ రోజు జిల్లాలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో పని చేసే వైద్యధికారులకు, ఫార్మాసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్ లకు రివ్యూ మీటింగ్ జరిగింది. దానిలో పాల్గొని ఆమె మాట్లాడుతూ వైద్యులు సమయపాలన పాటిస్తూ రోగులకు అందుబాటులో ఉండాలని, ఉదయం 9.00 నుండి 1.00 గంట వరకు ఒపీ చూసి మూమెంట్ రాసి ఫీల్డ్ కు వెళ్లాలని, ఆసుపత్రిలో గల ఫార్మసీ, ల్యాబ్ సమీక్షించి అవసరం అయిన మందులను e ఔషది ద్వారా ఇండెంట్ చేసి రోగులకు సరైన మందులను పంపిణి చేయాలని, ల్యాబ్ లో జరిగే పరీక్షలు, ల్యాబ్ కు సంబందించిన పరికరాలను వెంటనే ఏర్పాటు చేసి టెస్టులు నిర్వహించడం ద్వారా రోగులకు ఏ ఇబ్బంది లేకుండ చూడాలని అన్నారు. అలాగే స్థాఫ్ అందరు అటెండెన్స్ టైం ప్రకారం వేయాలని, ఆరోగ్య కార్యక్రమాలు మతాశిశుసంక్షేమం, వ్యాదినిరోధక టీకాలు, అసంక్రమణ, సంక్రమణ వ్యాదుల నియంత్రణ కార్యక్రమాలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని చెప్పారు. పని చేస్తున్నారు దానిని హెచ్ఎంఐఎస్ పోర్టల్ నందు అప్డేట్ చేయలేకపోతున్నారని, వాటిని అప్డేట్ చేసి లక్ష్యాలను సాధించి జిల్లాను వైద్య ఆరోగ్య సేవలలో ముందుంచాలని కోరారు. సిఖిల్ సెల్ అనేమియా పరీక్షలు 100 శాతం చేయాలన, తమ పరిధిలో గల హాస్టల్, గురుకులాలు, స్కూల్స్ నందు ఎప్పటికప్పుడు విజిట్ చేసి పిల్లల ఆరోగ్య సమస్యలకు తగిన చికిత్సలు అందించాలని కోరారు. తన అనుమతి లేకుండ సెలవులు పెట్టారాదనీ, తగు సమాచారన్ని పంపాలని చెప్పారు.క్వాలిటీ ఎస్సూరెన్స్ కొరకు కొన్ని పీ హెచ్ సి లలో సబ్ సెంటర్లను ఎంపిక చేశామని వాటిని అన్ని విధాలా తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్ర, కేంద్ర స్థాయి అధికారులు కొన్ని కార్యక్రమాల అమలు తీరును పరీక్షించాటానికి వస్తున్నారని వారికి తగు సమాచారన్ని ఇవ్వాలని కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రల పని తీరు మెరుగు పడక పోతే చర్యలు తప్పవని అన్నారు. డిప్యూటీ డి ఎం ఎచ్ ఓ డాక్టర్ సైదులు మాట్లాడుతూ మాతా శిశు సంక్షేమ కార్యక్రమంలో జిల్లా వెనుక పడుతున్నామని వాటిని ఎప్పటికప్పుడు వైద్యులు సమీక్షించాలని కోరారు. పి ఓ (ఎయిడ్స్ &లెప్రసీ )డాక్టర్ బిందు శ్రీ మాట్లాతు జిల్లా లెప్రసీ సర్వే ను విజయవంతం చేసి లెప్రసీ కేసులను గుర్తించి తగు చికిత్సలు అందించాలని కోరారు పి ఓ (CHI)డాక్టర్ చందు నాయక్ మాట్లాడుతూ వ్యాది నిరోధక టీకాలు కొన్ని పి హెచ్ సి లు తక్కువగా నమోదు అవుతున్నాయని ఎప్పటికి అప్పుడు అప్ డేట్ చేయాలని, ఆర్ బి ఎస్ కే కార్యక్రమంలో డాక్టర్ లు పర్యవేక్షించాలని కోరారు. PO (NCD)డాక్టర్ రామారావు మాట్లాడుతూ అసంక్రమణ వ్యాధులు కార్యక్రమం అమలును పగడబందీగా చేయాలని కోరారు. PO(NCVBDC)డాక్టర్ వెంకట రమణ మాట్లాడుతూ సిఖేల్ సెల్ అనిమియా కార్యక్రమంలో ట్రైబల్ పీపుల్ కు రక్త పరీక్షలు జరిపి, సిఖిల్ సెల్ అనిమియా గుర్తింపు లో సహకరించాలని, తద్వారా ప్రజలను రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డెమో సాంబశివరెడ్డి, డీపీవో దుర్గ సిబ్బంది పాల్గొన్నారు.

# మిస్ వోగ్‌స్టార్ ఇండియా రన్నర్ గా రజిని రెడ్డి







**పెనుబల్లి, డిసెంబర్ 20, ప్రజా జ్యోతి :**

ఇండియాలో జాతీయ స్థాయి మిస్ వోగ్‌స్టార్ అందాల పోటీలు ప్రతి ఏటా వివిధ రాష్ట్రాలలో నిర్వహిస్తూ ఉంటారు. గురువారం రాజస్థాన్ నందు జీ టీవీ స్టూడియో నందు నిర్వహించిన మిస్ వోగ్‌స్టార్ ఇండియా 2024 అందాల పోటీలలో ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం వియం బంజర గ్రామానికి చెందిన జన్నారెడ్డి నరసింహారెడ్డి (రిటైర్డ్ సిఐ) కుమార్తె రజినీ రెడ్డి సెకండ్ రన్నర్ అప్ గా నిలిచి తెలంగాణ రాష్ట్రానికి గౌరవాన్ని దక్కించారు. రజినీ రెడ్డి హైదరాబాదులో నివాసం ఉంటూ అందాల పోటీల్లో పాల్గొని కిరీటం దక్కించుకోవడం పట్ల సహచరులు, కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ పోటీకి ఇండియా మొత్తంలో 140 మంది మహిళలు పాల్గొన్నారు. అందాల సుందరి చే కిరీటం ధరించడం ఎంతో ఆనందంగా ఉంది అని రజినీ రెడ్డి తెలిపారు. రజినీ రెడ్డి తన అచీవ్‌మెంట్ పై తన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రస్తుతం తాను ఎమ్మెస్సీ ఎంఫిల్ పూర్తి చేసి పీ.హెచ్.డీ చేస్తున్నానని, ప్రతిష్టాత్మకమైన విజయాన్ని అందించినందుకు నేను చాలా సంతోషంగా మరియు వినయంగా ఉన్నాను. ఇప్పటి వరకు జరిగిన ప్రయాణం అద్భుతమైనది. నా భర్త చంద్రశేఖర్ రెడ్డి, తల్లి జన్నారెడ్డి విజయ మరియు తండ్రి జన్నారెడ్డి నరసింహారెడ్డి, కూతురు మేఘనా రెడ్డి యొక్క ప్రేమ మద్దతు వల్లనే ఇది సాధ్యమైందని, నా ప్రయాణంలో భాగమైన వారందరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

# త్రివేణి పాఠశాలలో కొనసాగుతున్న మ్యాథ్స్ ఫెస్ట్






ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని గత రెండు రోజులుగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో మ్యాథ్స్ ఫెస్ట్ నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థుల చేత రామానుజన్ నంబర్ నమూనాను, విద్యార్థులు వరుసలుగా నిలబడి రూపొందించడం, గణిత శాస్త్రానికి సంబంధించి శ్రీనివాస రామానుజన్ కి సంబంధించినటువంటి అంశాలతో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించడం జరిగింది. ఈరోజు కార్యక్రమాల్లో భాగంగా గణిత శాస్త్రం పైన క్విజ్, రామానుజన్ టాలెంట్ టెస్ట్, మ్యాథ్స్ టేబుల్స్, రామానుజన్ చిత్రపటం గీయడం మొదలైన అంశాల్లో విద్యార్థినీ విద్యార్థులకు పోటీలు నిర్వహించడం, ఇందులో భాగంగా క్విజ్ కాంపిటీషన్లో బ్లూ , రెడ్ హౌస్ కు సంబంధించిన విద్యార్థులు గెలుపొందడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ గణిత శాస్త్రము సర్వశాస్త్రములకు తల్లి వంటిదనీ, గణితంలో ఎవరైతే చక్కని ప్రతిభ కనబరుస్తారో వారు జీవితంలో అత్యంత ఉన్నత స్థానాలను అధిరోహించగలుగుతారని, సర్వశాస్త్రాలను సులభంగా నేర్చుకోగలుగుతారని అన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గణితశాస్త్రం పైన త్రివేణి పాఠశాల ప్రత్యేకమైన శ్రద్ధ చూపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వర్ రావు గారు సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ అలాగే ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# హెూం మంత్రి రాజీనామా చేయాలని దిష్టిబొమ్మ దగ్ధం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



దేశానికి హెూం మంత్రి గా వున్న వ్యక్తి ఎటువంటి సిగ్గు శరం లేకుండా దేశ రాజ్యాంగాన్ని తయారు చేసిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దేశ ప్రతిష్టను పరువు తీయడమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు తీవ్రంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలు చేశారు. శుక్రవారం పార్టీ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నుంచి సరితా క్లీనిక్ సెంటర్ వరుకు ర్యాలీ నిర్వహించి హెూం మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సరితా క్లీనిక్ సెంటర్ లో దగ్ధం చేశారు . ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ రాజ్యాంగం 75వ వార్షికోత్సవం సందర్భంగా రాజ్యసభలో జరిగిన చర్చలో అమిత్ షా.. అంబేద్కర్ ను కించపరిచేలా చేసిన వాఖ్యలు దేశవ్యాప్తంగా ప్రజల మనోభావాలను అవమానించేలా వున్నాయి అని విమర్శించారు. ఆయన తన మనువాద దృక్పథాన్ని బయట పెట్టారు అని విమర్శించారు మోడీ కూడా అమిత్ షా ను సమర్థించడం తీవ్ర అన్యాయం అని ఆరోపించారు. అమిత్ షా కు కేంద్ర హెూంశాఖ మంత్రి గా వుండే హక్కు లేదు అని వెంటనే రాజీనామా చేయాలని అని డిమాండ్ చేశారు. రాజీనామా చేసే వరుకు ఖమ్మం జిల్లాలో పెద్ద ఎత్తున అఖిల పక్షం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ కి అంతరాయం

**-మధిర పట్టణ విద్యుత్ శాఖ**

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

నేడు జిలుగుమాడు సబ్ స్టేషన్ నందు మరమ్మతులు నిర్వర్తిస్తున్నందువల్ల ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా విద్యుత్ సరఫరా నిలిపివేయబడును కావున సబ్ స్టేషన్ పరిధిలోని మధిర టూ టౌన్ తో పాటు జిలుగుమాడు, ఆతుకూరు, నక్కలగరువు, కాజీ పురం, మాటూరు, మాటూరు పేట, నాగవరప్పాడు, సైదల్లిపురం, సిద్దినేనిగూడెం, అంబారుపేట గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడునని మధిర పట్టణ విద్యుత్ శాఖ ఏఈ ఎస్. అనిల్ కుమార్ తెలియజేస్తున్నారు.

# రుణాల రికవరీలపై దృష్టి సారించాలి

**-సమావేశాలకు తప్పనిసరిగా హాజరు కావాలి.**

**-పనిచేయని వివో ఎల్ లపై చర్య తీసుకోండి.**

**-స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీజ.**

కారేపల్లి డిసెంబర్ 20, ప్రజా జ్యోతి:



డ్వాక్రా మహిళా సమాఖ్య సభ్యులు తీసుకున్న రుణాల రికవరీ లపై దృష్టి సారించాలని ప్రతి సమావేశాలకు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని స్థానిక సంస్థల అడిషనల్ కలెక్టర్ శ్రీజ అన్నారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి వెలుగు కార్యాలయంలో విజేత మండల మహిళా సమాఖ్య వార్షిక మహాసభ కు హాజరై మహిళా సమాఖ్య సభ్యులకు పలు సూచనలు చేశారు. సమావేశానికి గ్రామ దీపికలు ఇతర సభ్యులు గైరాజరిపై సంబంధిత సీసీలను అడిగి ఆరా తీశారు. గ్రామ దీపికలు తప్పనిసరిగా ప్రతి సమావేశానికి హాజరుకావాలని సూచించారు. డ్వాక్రా గ్రూప్ సభ్యులు కొన్న రుణాల విషయంలో సంబంధిత వివో ఎల్ రుణాల రికవరీ విషయంలో అలసత్వం వహించవద్దని హెచ్చరించారు. కొందరు గ్రామదీపకులు పనితీరు పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇలాంటి వాళ్లను ఎందుకు కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వచ్చే సమావేశం కల్లా వాళ్లలో మార్పు రాకపోతే చర్యలు తీసుకోవాలని సీసీలకు ఏపీఎంకు సూచించారు. సమాఖ్య పనితీరుపై ఏపీ ని అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్ ఎంపీడీవోజి. సురేందర్ ,ఎంపీ ఓ ఏం.రవీంద్ర ప్రసాద్, ఏపీఎం వెంకటేశ్వర్లు, సీసీలు అనిల్ కుమార్, పి పుష్ప, సొందు తదితరులు పాల్గొన్నారు .



# కేంద్ర మంత్రి దిష్టిబొమ్మ దహనం

కారేపల్లి,డిసెంబర్ 20, ప్రజా జ్యోతి:

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి అమిత్ షా బే షరతుగా క్షమాపణలు చెప్పాలని మాల మహానాడు నాయకులు అన్నారు.ఈ మేరకు కేంద్రమంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను కారేపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం దగ్ధం చేశారు.ఈ సందర్భంగా మాల మహానాడు నాయకులు మాట్లాడుతూ..భారత రాజ్యాంగంతో దేశంలో కోట్లాది మంది అణగారిన వర్గాల గొంతుగా మారి అన్నీ వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన విశ్వ జ్ఞాని బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయటం సరికాదన్నారు.దేశంలో మహానేత అని చెప్పుకునే అమిత్ షా అవమానకర రీతిలో వాక్యాలు చేయడం దురదృష్ట కరమనివారన్నారు.వెంటనే ఆయన వాక్యాలు వెనక్కి తీసుకుని భారత జాతికి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల అధ్యక్షులు సోమందల రాములు, గ్రామ శాఖ అధ్యక్షులు మైపు పిరయ్య, సలహాదారుడు తలారి చంద్ర ప్రకాష్, నాయకులు తలారి దేవ ప్రకాష్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు ఆదేర్ల రాములు, అంబేద్కర్ సేన కన్వీనర్ పప్పుల నిర్మల, పొక్కిలి యుగంధర్, సోమందుల నాగరాజు, తొగరు పోతయ్య,

# ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ



**కారేపల్లి, డిసెంబర్ 20, ప్రజా జ్యోతి:**

సింగరేణి మండలంలోని పలు గ్రామాలకు చెందిన ఐదుగురు లబ్ధిదారులకు శుక్రవారం ఖమ్మం ఎంపీ కార్యాలయం లో సుమారు రెండు లక్షల రూపాయల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు,మద్దిని చంద్రశేఖర్, రాధాకృష్ణ , తొగర శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# గురుకులంలో ఎలుకల భారీన పడేఅస్వస్థతకు గురైన విద్యార్థిని పరామర్శించిన

**-జనసేన పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ మిరయాల రామకృష్ణ**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం దానవయిగూడెం బీసీ గురుకులంలో ఎలుకలు గాయపరచడంతో అస్వస్థతకు గురైన విద్యార్థినిని ఖమ్మం మమతా హాస్పిటల్లో పరామర్శించిన జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ ఇంచార్జి రామకృష్ణ మిరియాల. హాస్టల్లో ఉన్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, శుభ్రత గురించి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యను నిర్లక్ష్యం చేస్తూ గురుకులాల్లో చదువుతున్న sc, st, బీసీ, మైనారిటీ విద్యార్థులను అద్వానంగా వదిలివేస్తున్నారు అని మండి పడ్డారు. ఈ కార్యక్రమం లో జనసేన జిల్లా నాయకులు బండారు రామకృష్ణ, నగర కమిటీ ఉపాధ్యక్షులు బానోత్ దేవేందర్, రఘునాథపాలెం మండల అధ్యక్షులు సచ్చు శ్రవంత్, నగర కమిటీ సెక్రటరీ లింగాల పుల్లారావు, దుండుగుల నాగరాజు,నారపోగు ప్రభాకర్ విద్యార్థి విభాగం అధ్యక్షులు గంజి ఉదయ్, ప్రధాన కార్యదర్శి రాకేష్, ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

# సీఎం కప్ రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థిని కనకపుడి కావేరి

**మధిర ఆర్సి ప్రజా జ్యోతి**



ఖమ్మం జిల్లా స్థాయి సీఎం కప్ కబడ్డీ పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి కు చెందిన,9 వ తరగతి విద్యార్థి కనకపుడి కావేరి అత్యుత్తమ ఆటను ప్రదర్శించి రాష్ట్రస్థాయి సీఎం కబడ్డీ పోటీలకు ఎంపికైంది. మండల స్థాయి స్కూల్ గేమ్స్ లో, సీఎం కప్ పోటీల్లోనూ కావేరి ఉత్తమ ఆటతీరుతో అనేక మెడల్స్ సాధించింది. డిసెంబర్ 31 వ తారీకు నుంచి మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలలో కావేరి పాల్గొంటుందని హెచ్ఎం శ్రీ తోట నరసింహారావు గారు తెలియజేశారు. ఈ పోటీలకు ఎంపికైన కావేరి ని, తర్ఫీదునిచ్చిన పిడి మాధవరావు గారిని ఉపాధ్యాయులు బి జ్ఞానేశ్వర చారి, బి కోటేశ్వరరావు, కే ఆదం, పి కిషోర్, టీ జ్యోతిర్మయి ,ఎస్ శ్రీదేవి, ఎస్ సంధ్య లక్ష్మి, రామచంద్ర రావు , శైలజ, ఎం స్వాములు, ఏ కృష్ణమూర్తి, సువర్ణ ,యన్ సూర్య ప్రకాష్, సీత, గ్రామస్తులు క్రీడాకారులు ప్రత్యేకంగా అభినందించారు.

# అయ్యప్ప స్వాముల ఇరుముడి కార్యక్రమములో పాల్గొన్న డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

**కారేపల్లి, డిసెంబర్ 20, ప్రజా జ్యోతి:**



సింగరేణి మండలం గిద్దవారిగూడెంలో ఆంజనేయ స్వామి గుడి ఆవరణలో అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమం మంద్రు పుల్లయ్య గురుస్వామి, కేలోత్ రవి గురు స్వామి ల సమక్షంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్ పాల్గొని స్వాములందరకు పూలమాలలు వేసి ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వాములను ఉద్దేశించి వారు మాట్లాడుతూ నలభై రోజులు కఠినదీక్షతో ఏకభుక్త%శీ% తో, కటిక నేలపై పడుకుని, పాదరక్షలు లేకుండా తమ వృత్తి ధర్మాన్ని మరువకుండా ఉండి శబరిమలై యాత్రకు బయలుదేరుతున్న సందర్భంగా అందరికీ, అయ్యప్ప స్వామి ఆశీస్సులు అందరికీ ఉండాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేగల ఉపేందర్, బొబ్బలు ఉపేందర్,గోపికృష్ణ గురు స్వామి, దేగల కృష్ణ గడ్డమీది లింగయ్య, కన్నబోయిన ఉపేందర్ రామారావు శేఖర్ వెంకటేష్, రాము నవీన్ వినోద్ రాజేష్ గణేష్ లోకేష్ ఆదినారాయణ నవీన్ కృష్ణమూర్తి నగేష్ రాము మరియు అయ్యప్ప స్వాముల బంధువులు మరియు తదితరులు పాల్గొన్నారు

# తుమ్మలను కలిసిన ఎ.ఎం.సి చైర్మన్.... దోమ.నూతన కార్యాలయం, స్పెషల్ గ్రేడ్ కోసం మంత్రి తుమ్మలకు వినతి

**సత్తుపల్లి డిసెంబర్20 ప్రజా జ్యోతి.**

వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ను ఆయన చాంబర్ లో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం శిథిలావస్థలో ఉన్నదని, సింగరేణి బ్లాస్టింగ్ వలన ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి అని, ఉద్యోగస్తులు తమ విధులను భయంతో చేస్తున్నారని, నూతన భవనం మంజూరు చేయాలని, మైనర్ రిపేర్లు పూర్తి చేయాలని, అన్ని అర్హతలు ఉన్నా సెకండ్ గ్రేడ్ లో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయాన్ని, స్పెషల్ గ్రేడ్ లో తీసుకురావాలని మంత్రికి విన్నవించారు. అన్ని గమనించిన మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించినారు. ఆయన వెంట కల్లూరు కాంగ్రెస్ నాయకుడు ప్రభాకర్ చౌదరి ఉన్నారు.



# కార్మిక విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

**– టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ.వెంకన్న జి రామయ్య**





**కల్లూరు డిసెంబర్ 20(ప్రజా జ్యోతి):**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకన్న జి రామయ్య పిలుపునిచ్చారు.మహాసభకు ముందు అరుణ పతాకాన్ని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు ఏ వెంకన్న ఎగరవేశారు.శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో టి యు సి ఐ కల్లూరు ఏరియా మహాసభ కే పుల్లారావు అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ 126 సంవత్సరాల క్రితం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న సమ్మె హక్కుపై మోదీ ప్రభుత్వం దాడి కొనసాగుతుందని పెరిగిన ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు పెంచాలని,అదేవిదంగా తెలంగాణలో ప్రజాస్వామ్యంలోని హక్కులు చెప్పుకుంటూ కార్మికుల హక్కుల కోసం,జీపీ,మునిసిపలిటీ,ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటైజర్ వర్కర్స్,మధ్యాహ్న భోజన కార్మికులు,ఆశ వర్కర్స్ వేతనాలు కోసం పోరాడుతుంటే పోలీసులతో అరెస్ట్ చేయించడం సరైనది కాదని వారు అన్నారు.కేంద్ర రాష్ట్ర పాలకులు కార్మికులు శ్రమ ను దేశంలో పెట్టుబడి దారులనా ఆధాని,అంబానీ కి పాలకులు దోసి పెడుతున్నారని వారు అన్నారు. అమరవీరుల సంతాప తీర్మానాన్ని కల్లూరు ఏరియా కార్యదర్శి కె.పుల్లారావు ప్రవేశపెట్టాడు.అనంతరం కల్లూరు ఏరియా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది.అధ్యక్ష,కార్యదర్శులుగా బి.సత్యం,కె పుల్లారావు,ఉపాధ్యక్షులుగా సీతయ్య ఏడుకొండలు సహాయ కార్యదర్శులుగా నాగేశ్వరరావు మాల్యాద్రి కోశాధికారిగా పున్నయ్య తోపాటు 12మందితో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా సహాయ కార్యదర్శి వై బాబు,జిల్లా నాయకులు అమర్లపూడి శరత్,ఎస్.కె లాల్ మియా,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం,కల్లూరు డివిజన్ కార్యదర్శి బీరెల్లి లాజరు,కె.పుల్లారావు,అర్. సీతయ్య, బి.సత్యం, రాములు, వెంకటనారాయణ, కోటేశ్వరావు,అంజన్ రావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మొదటిరోజు విజయవంతమైన ద్యానోత్సవం

**-ముఖ్య అతిథిగా కూసుమంచి మాజీ సర్పంచ్ చెన్న. మోహన్ రావు**

**పాలేరు డిసెంబర్20 ప్రజా జ్యోతి**

కూసుమంచి మండల కేంద్రంలోని ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో మూడు రోజుల ధ్యాన ఉత్సవం శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మొదటిరోజున ద్యానోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి గ్రామ మాజీ సర్పంచ్ చెన్న మోహన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచితంగా కుసుమంచి ప్రజానీకానికి ఇంత మంచి కార్యక్రమం అందజేస్తున్న హార్ట్ ఫుల్ నెస్ సంస్థ వారిని అభినందించారు. మిగతా రెండు రోజులు జరుగు ధ్యాన ఉత్సవం కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రజలందరూ దీనిని వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఖమ్మం హార్ట్ ఫుల్ నెస్ కోఆర్డినేటర్ టి నరసింహా చారి మాట్లాడుతూ సమగ్ర ఆరోగ్యానికి ధ్యానం యొక్క ఆవశ్యకతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ ట్రైనర్స్ ఏ నరేందర్, కె అనురాధ, ఎన్ కరుణాకర్, వెల్లంపల్లి రాజేంద్రప్రసాద్, ఎం కవిత, బి జ్యోతి, పి అరుణ, మోహన్ మురళీ, గ్రామ పెద్దలు భారీ భద్రం, బోనగిరి రాజేంద్రప్రసాద్, అద్దంకి ఉపేంద్ర చారి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.









# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో గల ఈవిఎం గోడౌన్ ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఉన్న బ్యాలెట్, కంట్రోల్ యూనిట్ లు భద్రపరిచిన గదులను, మొదటి అంతస్తులో భద్రపరిచిన వి.వి. ప్యాట్ గది సీల్ ను రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారుల సమక్షంలో గదులకు ఉన్న సీల్ ను చూసి ఓపెన్ చేసి పరిశీలించారు. అనంతరం అందరి సమక్షంలో తిరిగి సీల్ వేసారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూఈవిఎం గదులలో ఎక్సాస్ట్ ఫ్యాన్ ఉన్న ప్రదేశంలో బయటి వైపు మెస్ జాలి ఏర్పాటు చేయాలని, ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, పరిసరాల్లో చెత్త చేరకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. సంబంధిత రిజిస్టర్ లను పరిశీలించి తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, అగ్నిమాపక శాఖ అధికారి నాగరాజు, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి జి. విద్యాసాగర్,



సి.పి.ఎం. పార్టీ ప్రతినిధి ప్రభాకర్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి కె. ఉమా శంకర్, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి హుస్సేన్, అధికారులు, తదితరులు ఉన్నారు.

# అంబేద్కర్ ను అవమానించడం దేశద్రోహమే

**-రాహుల్ గాంధీ పై భౌతిక దాడి చేయడం అత్యంత హేయమైన చర్య**
**-అమిత్ షా బే షరతుగా క్షమాపణ చెప్పాలి.**
**-కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య**



పాలేరు డిసెంబర్20 ప్రజా జ్యోతి

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి మీద కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్ షా అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవమానించడం బిజెపి అహంకార ధోరణికి పరాకాష్ట అని కూసుమంచి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలను దేశం మరిచిపోదు, సహించదని, వెంటనే బేషరతుగా దేశ ప్రజలందరికీ అమిత్ షా క్షమాపణలు చెప్పాలని పెండ్ర అంజయ్య డిమాండ్ చేశారు.అంబేద్కర్ ని అవమానించిన తీరుపై పార్లమెంట్ ఆవరణంలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శాంతియుత మార్గంలో నిరసన తెలుపుతున్న క్రమంలో కొందరు బిజెపి ఎంపీలు పార్లమెంట్ భవనంలోకి రాహుల్ గాంధీ ని రానివ్వకుండా, భౌతిక దాడి చేయడం, బెదిరింపులకు పాల్పడడం మంచి పద్ధతే నా? అని ప్రశ్నించారు. ఇది ముమ్మాటికి సహించని చర్య కదా.?, బిజెపి ఎంపీలు రౌడీలు మాదిరిగా ప్రవర్తించడం మంచి పద్ధతేనా? ఇది ప్రజాస్వామ్యం అవుతుందా? ఇవి ప్రజాస్వామ్యానికి చీకటి రోజులు కావా.? అని అంజయ్య అభిప్రాయపడ్డారు. అంబేద్కర్ కీర్తి ప్రతిష్టలు కాపాడడం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఇలాంటి ఎన్ని అవమానాలు అయినా భరించడానికి రాహుల్ గాంధీ సిద్ధమని చెప్పడం కానీ సగటు అంబేద్కర్ వాదికి ధైర్యాన్నిచ్చే అంశమని తెలిపారు. ఒంటెద్దు పోకడతో బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని, ఇది ముమ్మాటికి దేశ ప్రజలను అవమానించడమే అని అమిత్ షా నిరంకుశత్వాని వీడి, హుందాతనంగా దేశ ప్రజలకు వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో దేశ ప్రజలందరూ పురవీధుల్లో బహిరంగ నిరసనకు తెలియజేస్తామని హెచ్చరించారు.

## హిందూపూర్ ఎంపీ పార్థసారథిని కలిసిన ఏపీ స్టేట్ సెక్రటరీ మోదుగు బాలకృష్ణ

తల్లాడ, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్):

లిహిందూపూర్ ఎంపీ కె. పార్థసారథిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యార్థి విభాగం కార్యదర్శి మోదుగు బాలకృష్ణ కలిశారు. శుక్రవారం విజయవాడలోని ఓ కార్యక్రమంలో ఎంపీని ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు కొద్దిసేపు ఆత్మీయంగా పలకరించుకొని పలు విషయాలను చర్చించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయాలని ఆయనకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీకి అందించారు. ఎంపీకి బాలకృష్ణ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

# చట్ట ప్రకారం పిల్లలను దత్తత తీసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరం**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

అనాథ పిల్లలను తల్లిదండ్రులు చట్ట ప్రకారం దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్, స్త్రీ-శిశు సంక్షేమ శాఖ ఆధీనంలో ఉన్న ఇద్దరు పిల్లల దత్తత ప్రక్రియను కలెక్టరేట్ లో చేపట్టి, దరఖాస్తు చేసిన అమెరికా, ఖమ్మం కు చెందిన దంపతులకు పిల్లలను అప్పగించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు దత్తత తీసుకున్న తల్లిదండ్రులకు న్యాయబద్ధమైన బిడ్డగా మారతారని, దత్తత పిల్లలకి ప్రభుత్వం ద్వారా చట్ట భద్రత కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ పిల్లలకి దత్తత ప్రక్రియ ద్వారా తల్లిదండ్రులుకి అందించడం వలన వారికి బంగారు భవిష్యత్తు లభిస్తుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత తీసుకుంటున్న తల్లి దండ్రులతో వారి వృత్తి, కుటుంబ నేపథ్యం మొదలగు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. చట్ట విరుద్ధంగా పిల్లలను పెంచుకోవడం నేరమని, చట్ట విరుద్ధంగా పిల్లలను దత్తత ఇచ్చిన, తీసుకున్న వారికి 3 సంవత్సరాల కారాగార శిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధించబడుతుందని కలెక్టర్ అన్నారు. ఏ ప్రయోజనాల కోసం అయినా ఒక బాలుడు/బాలికను అమ్మటం కానీ, కొనటం కానీ జరిగితే వారికి 5 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, దానితో పాటు లక్ష రూపాయల జరిమానా విధించబడుతుందని తెలిపారు. దత్తత పట్ల ఆసక్తి గల వారు https://cara.wcd.gov.in/ నందు రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి, డి.సి.పి.ఓ. విష్ణు చందన, సంబంధిత అధికారులు, తదితరులు





# వరి కొయ్యలను కాల్చకుండా భూసారాన్ని పరిరక్షించుకుందాం

**-కలియ దున్నితే ఎన్నో ప్రయోజనాలు**
**కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. సరిత**

పాలేరు డిసెంబర్20 ప్రజా జ్యోతి

వరి కొయ్యలను పత్తి కట్టను పొలాలు చేనులో కాల్చడం వలన భూస్వరాన్ని కోల్పోవడంతో పాటు వాతావరణ కాలుష్యం మనుషుల ఆరోగ్యం కూడా దెబ్బతింటుందని కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు బి. సరిత అన్నారు. తిరుమలాయపాలెం, నేలకొండపల్లి, కూసుమంచి మండలంలోని పలు గ్రామాలలో వరి కోయలను పత్తి కట్టను పొలాల్లో కాల్చడం వల్ల జరుగు అనర్థాలపై రైతులకు వివరించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వానాకాలంలో ఎక్కువ విస్తరణలో సాగు చేసే పంటలో వరి పత్తి పంటలు ప్రధానమైనవి అన్నారు. సాగు చేసే పంటలో సుమారు 80 నుంచి 90 శాతం పంట వ్యర్థాలు అవశేషాలు వరి పత్తి నుండి ఉత్పత్తి ఉత్పత్తి అవుతున్నాయి. సుమారు ఒక హెక్టార్లో పండించిన వరి సుమారు 5- 6 -7 టన్నులు, పత్తి నుండి 2-3 టన్నులు ఉత్పత్తి అవుతున్నాయి. పంటలు కోసిన 30 నుంచి 30బి 40% ,వరి కోయిలను 90 నుంచి 95% పత్తి మొలలను కాల్చడం జరుగుతుందన్నారు. పంట అవశేషాలను తగలబెట్టడం వల్ల జరిగే నష్టాలు ఒక తన్ను వరిగడ్డ కాల్చడం వల్ల 5.5 కిలోల నత్రజని, 2.3 కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం, 1.2 కిలోల సేంద్రియ, కార్బన్ కోల్పోవడం జరుగుతుందన్నారు .అదేవిధంగా 60 కిలోల కార్బన్ మోనా సైడ్, 1460 కిలోల కార్బన్ డయాక్సైడ్ ,వాతావరణ విడుదలై, వాయు కాలుష్యం అవుతుందన్నారు. మానవుల ఊపిరితిత్తులకు సమస్య కలిగే క్యాన్సర్ లక్షణాలు విడుదలడం జరుగుతుంది అన్నారు. మండే అవశేషాల నుండి వచ్చే నెల ఉష్ణోగ్రత పెంచి నేలల్లో ఉండే ప్రయోజకరమైన సూక్ష్మజీవులు మరణిస్తాయని అన్నారు. గ్రీన్ హౌస్ వాయువులు ఇతర విషవాయులు విడుదలైన వాతావరణంలో మార్పులు జరగటం అవుతుందన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా పంటల నుండి వచ్చే అవశేషాలు ఏ విధంగా వినియోగించుకోవాలి స్వల్పకాలిక వరి రకాలు ఎన్నుకోవడం ద్వారా త్వరగా కోతలు చేపట్టి పంట వ్యర్థాలను నేలలోని కలిగియ దున్నాలన్నారు. వరిగడ్డిని తొందరగా 15 నుంచి 20 రోజుల్లోపు







కొల్లడానికి సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా సూక్ష్మజీవులు నుండి తయారుచేసిన పదార్థాలను ఉపయోగించి త్వరగా పంటను వేసుకోవచ్చు అన్నారు. ఈ విధంగా ఎంతో విలువైన పంట అవశేషాలను తగలబెట్టకుండా వ్యవసాయంతో సద్వినీ చేసుకోవడం ద్వారా భూస్వాదం పెరిగి వాతావరణ కాలుష్యం తగ్గి ఎరువుల మోతాదును తగ్గించుకొని ఖర్చు తగ్గే విధంగా లాభసాటిగా మార్చుకోవాలని రైతు సోదరులకు ఆమె వివరించారు .

# కలెక్టర్ ను కలిసిన డాక్టర్ మట్టా

**-భూ నిర్వాసితుల సమస్యల తీర్చండి...**

**-ఎకరాకు 35 లక్షల నష్టపరిహారాన్ని అందించండి.**

సత్తుపల్లి డిసెంబర్20 ప్రజా జ్యోతి.

సింగరేణి వలన నష్టపోయిన భూ నిర్వాసితులకు పరిష్కారం చేయాలని, సత్తుపల్లి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కిష్టారం, కొత్తూరులో గల రైతులు భూమి కోల్పోయి, పరిహారం అందక నానా ఇబ్బందులు పడుతున్నారని, వారికి తక్షణమే న్యాయం చేసి ఎకరం భూమికి రూ.. 35 లక్షల రూపాయలను పరిహారంగా అందించి వారిని ఆదుకోవాలని ఆయనకు విన్నవించారు. ఆయన వెంట భీమిరెడ్డి సుబ్బారెడ్డి కొప్పుల నరేందర్ రెడ్డి నరుకుళ్ళ అప్పారావు, కొత్తూరు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.




## మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రులపై

# వాహన యజమానులపై కేసులు

**రాజన్న సిరిసిల్ల :** తల్లిదండ్రులు మైనర్ డ్రైవింగ్ విషయంలో పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి జిల్లా వ్యాప్తంగా ఐదు రోజులలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో 285 వాహనాలు సీజ్. తరచు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే కేసులు తప్పవు, జిల్లా వ్యాప్తంగా మైనర్ డ్రైవింగ్ లపై ప్రత్యేక దృష్టి సారించి మైనర్ మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి 285 వాహనాలు సీజ్ చేసి,పట్టుబడిన మైనర్లకు వారి తల్లిదండ్రులకు సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో కౌన్సెలింగ్ నిర్వహించి తరచు మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్. గతంలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన సుమారు 300 వాహనాలు సీజ్ చేసి వారి తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి ఈ చాలాన్ల కింద జరిమాన విధిస్తూ వాహనాలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. కారణం లేని మరణం ఒక రోడ్డు ప్రమాదమే కావున ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు తెలియని మైనర్లకు వాహనాలు ఇచ్చి ప్రోత్సహించవద్దని,దానితో వారు తెలిసి తెలియని డ్రైవింగ్ తో ప్రమాదాలకు కారణం అవుతున్నారన్నారు. రుద్రంగి పోలీస్ స్టేషన్ పరిధిలో మైనర్ డ్రైవింగ్ చేయడం వలన ఒక వ్యక్తి మరణించాడని ఆ మైనర్ తల్లిదండ్రులపైన కేసు నమోదు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేసారు. మైనర్ డ్రైవింగ్ చేస్తూ,మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణంమై ఎదుటి వారి ప్రాణాలకు




ప్రమాదం కలిగిస్తే 10 సంవత్సరాల కఠిన శిక్షలు పడేల చట్టాలు ఉన్నాయన్నారు. తల్లిదండ్రులకు,వాహనాల యజమానులు పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని 18 సంవత్సరాలు నిండాని పిల్లలు వాహనాలు ఇవ్వద్దన్నారు. పిల్లలకు వాహనాలు ఇవ్వడం వలన ఏదైనా జరగరాని సంఘటనలు జరిగితే కుటుంబం జీవితాంతం బాధపడవలసి వస్తుందని పిల్లలను రోడ్డు ప్రమాదం ద్వారా దూరం చేసుకోవడం కుటుంబ సభ్యులకు తల్లిదండ్రులకు తీరని లోటు అన్నారు. మైనర్ డ్రైవింగ్, రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు గురించి జిల్లాలో అన్ని పాఠశాలల్లో విద్యార్థిని విద్యార్థులకు రోడ్ సేఫ్టీ ఎడ్యుకేషన్ క్లాసెస్ కార్యక్రమం ద్వారా విద్యార్థి దశ నుంచే ట్రాఫిక్ నిబంధనల, మైనర్ డ్రైవింగ్ జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## మిస్సింగ్ అయిన బాలికను తల్లిదండ్రులకు అప్పగించిన వేములవాడ పోలీసులు

**వేములవాడ :** వేములవాడ పట్టణంలోని హరిహర ఫంక్షన్ హాల్ వద్ద రెండు సంవత్సరాల బాలిక హన్సిక మిస్సింగ్ అయింది. అయితే కోడిమ్యాల నుండి రమేష్ రమ్య దంపతులు గురువారం రోజున బందువుల పెళ్లి కోసం వేములవాడ కి వచ్చారు. రాత్రి బందువుల ఇంటి వద్దనే ఉండగా తెల్లవారు జమున బాలిక మిస్సింగ్ అయింది. అయితే ఆడుకుంటూ రోడ్డు దాటి ముందుకు చాలా దూరం వెళ్ళింది. కుటుంబ సభ్యులు ఎంత వెతికినా దొరక లేదు. వెంటనే కుటుంబ సభ్యులు పోలీస్ లకి సమాచారం ఇచ్చారు. అయితే దర్యాప్తు లో భాగంగా ప్రభు అనే యువకుడి కి పాపం దొరకడంతో పోలీస్ స్టేషన్ లో అప్పగించాడు. తల్లిదండ్రులకి బాలిక ను అప్పగించారు.



## యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి.అయితగాని. ప్రబాకర్ ను సన్మానించిన తుంబూరు దయాకర్ రెడ్డి



పాలేరు డిసెంబర్20 ప్రజా జ్యోతి

ఇటీవల విడుదలైన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన అయితగాని ప్రభాకర్ ని శుక్రవారం తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి ఘనంగా శాలువాతోసన్మానించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ అంబాల లక్ష్మీనారాయణ, సీతారామచంద్రస్వామి దేవస్థానం చైర్మన్ ముద్రబోయిన సత్యనారాయణ ,అయితగాని నాగేశ్వరావు ,మద్దెలఉపేందర్, అయితగాని రంగయ్య ,కత్తి వెంకన్న, అయితగాని. రామ్ గోపాల్, రామడుగు నాగాచారి,అయితగాని రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలి

**మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో రివ్యూ సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి :** పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మంథని, సుల్తానాబాద్ మున్సిపాలిటీ పని తీరు పై సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాలలో రోడ్ల పై చెత్త లేకుండా పారిశుధ్య చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. పట్టణంలోని ముఖ్యమైన ప్రాంతాలలో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లపై చెత్త ప్లాస్టిక్ ఉండకుండా చూడాలని అన్నారు. మంథని, సుల్తానాబాద్ పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి క్రింద మంజూరైన రోడ్లు, డ్రైయిన్, ఇతర అభివృద్ధి పనులను ప్రాధాన్యత క్రమంలో మార్చి నాటికి పూర్తి చేయాలని , రోడ్డు విస్తరణ మొదలగు అభివృద్ధి పనులకు ఆటంకం గా ఉన్న విద్యుత్ పోల్స్ ను విద్య శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ తొలగించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణాలలో ఆస్తి పన్ను, ట్రేడ్ లైసెన్స్ పూర్తి స్థాయిలో వసూలు చేయాలని, మున్సిపాలిటీలలో పని చేసే సిబ్బందికి జీతాల చెల్లింపు లేట్ కాకుండా చూడాలని అన్నారు. ఎల్.ఆర్.ఎస్ పెండింగ్ దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిష్కరించా లని అన్నారు. సుల్తానాబాద్ లోని డివైడర్ లలో మొక్కల పెంపకానికి చర్యలు తీసుకోవా లని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ పట్టణానికి డంప్ యార్డ్ ఏర్పాటుకు అనుకూలమైన స్థలాన్ని తహసిల్దార్ తో ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారు లకు తెలిపారు. ఈ సమావేశంలో సుల్తానాబాద్ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.